A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 94 బుధవారం అక్టోబర్ 11 - 2023 పేజీలు 4. వేల :4 /

## చంద్రబాబు అరెస్టు

# కేంద్రం పైన నెట్టిన జగన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10:

చంద్రబాబు అరెస్టును కేంద్రం పై నెట్టే ప్రయత్నం జరుగు తోందా? కేంద్ర పెద్దలకు తెలిసే చంద్రబాబు అరెస్ట్ జరిగిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీ సీఎం జగన్ ఇదే మాట చెబుతుండడంతో అనుమానాలకు బలం చేకూరుతోంది. కేసు దర్యాప్తు చేసింది సిఐడి. ఇప్పటికే ఈ కేసు బయటికి తీసింది కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ. అందుకే జగన్ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే చంద్రబాబు అరెస్టు జరిగిందని కొత్త నినాదం ప్రారంభించారు. అయితే ఇది వ్యూహాత్మకంగా చేసిందా? లేక ఆ ప్రభావం తమపై ఉండకూడదన్న కోణంలో చేసిందా? అన్నది తెలియాల్సి ఉంది.అయితే ఏపీ సీఎం జగన్ చంద్రబాబు అరెస్టుపై విభిన్నంగా స్పందిస్తూ వస్తున్నారు. తొలుత చంద్రబాబు అరెస్టుతో మాకు సంబంధం లేదని చెప్పుకొచ్చారు. మరోసారి పక్కా ఆధారాలతో దొరకడం వల్లే చంద్రబాబును అరెస్టు చేశారని ప్రకటించారు. చంద్రబాబు అరెస్టుతో నాకు సంబంధం లేదు.. ఆ సమయంలో నేను లండన్ లో ఉన్నానంటూ మరోసారి వెల్లడించారు. చంద్రబాబు బయట కంటే జైలులో ఉండడమే బెటర్ అని మరోసారి చెప్పుకొచ్చారు. ఇప్పుడు తాజాగా కేసుతో తమకు సంబంధమే లేదని.. చంద్రబాబుపై ఎలాంటి కక్ష లేదన్నారు. కేంద్ర దర్యాప్తు చేసి నిజాలు బయట పెట్టడం వల్లే చంద్రబాబు అరెస్టయ్యారని తాజాగా చెబుతున్నారు. గత ఎన్నికలకు ముందే చంద్రబాబు అవినీతి విషయాలు తెలుసుకొని ఈడి ఎంటర్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదంతా ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కే తెలిసే జరిగిందని సంకేతాలు ఇచ్చారు.

అయితే తాజాగా చంద్రబాబు అరెస్టు విషయంలో జగన్ రూటు మార్చడం హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు అరెస్టుతో సానుభూతి లభిస్తుందని టిడిపి ఆశిస్తోంది. కానీ అంతలా లేదని వైసిపి భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో చంద్రబాబు అరెస్టు ప్రభావం అధికార వైసిపి పై పడుతుందని జగన్కు తెలుసు. అందుకే దానిని అధిగమించేందుకే ఇలా ప్రకటన చేసి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల ముంగిట రిస్క్ చేయడం కొంత ప్రతికూల అంశమే. అయినా సరే జగన్ రిస్క్ కే ప్రాధాన్యమిచ్చారు.చంద్రబాబును అరెస్టు చేయించారు. 30 రోజులు పాటు జైలులో ఉంచగలిగారు. తాను అనుకున్నది సాధించుకున్నారు. రాజకీయ ప్రతికూల అంశంగా మారుతుందని తెలిసి కేంద్ర పెద్దలపై ఈ నెపాన్ని వేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఇప్పటికే రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తు కుదిరింది. బిజెపి ఈ కూటమిలో చేరుతుందని ఊహాగానాలు వస్తున్నాయి.తాజాగా సీఎం జగన్ వ్యాఖ్యలుబిజెపికి ప్రతికూలతగా మారుతాయి అని.. ఆ మూడు పార్టీల మధ్య గ్యాప్ వచ్చేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ కేసులో కేంద్ర పెద్దల పాత్ర ఉందన్న అనుమానాలు ఉన్నాయి. దానికి మరింత బలం చేకూర్చేలా జగన్ వ్యాఖ్యానించారు. దీంతో బిజెపితో టిడిపి,జనసేన లకు అంతర్యుద్ధం ప్రారంభం అవుతుందని.. ఒకవేళ పొత్తు కుదుర్చుకున్నా అనుకున్న ఫలితాలు రావని.. అందుకే జగన్ చంద్రబాబు అరెస్టు నేపథ్యాన్ని కేంద్ర పెద్దలపై వేయడంలో సక్సెస్ అయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ప్రధాని నరేంద్రమోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ ఫోన్

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బెంజమిన్ తనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు మోదీ సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా తెలిపారు.ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడి పరిస్థితులను నేతన్యాహూ తనకు ఫోన్ చేసి తెలియజేశారని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆ దేశానికి యావత్ భారత్ అండగా ఉంటుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధం లేని ప్రశ్నలు అడిగారు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 10:

మేము ప్రజల ముందుకు వెళ్లకుండా మాపై అక్రమ కేసులు బనాయించి, విచారణ పేరుతో కోర్టుల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సీఐడీ విచారణ అనంతరం నారా లోకేశ్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ...అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో విచారణకు పిలిచిన సీఐడీ అధికారులు 49 సంబంధం లేని ప్రశ్నలు అడిగారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చెప్పారు. అధికారుల నోటీస్ మేరకు బుధవారం కూడా విచారణకు హాజరవుతానని తెలిపారు. చంద్రబాబు అరెస్టు గురించి తెలియదంటున్న జగన్ డీజీపీ దగ్గర పాఠాలు నేర్చుకోవాలని లోకేశ్ చురకలు వేశారు.

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను సీఐడీ ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాల మేరకు నిర్దేశిత సమయం కంటే 5 నిమిషాల ముందే తాడేపల్లి సమీపంలోని సిట్ కార్యాలయానికి లోకేశ్ చేరుకున్నారు. హెరిటేజ్ సంస్థకు లబ్ధి చేకూరేలా ఇన్నర్ రింగు రోడ్డు ఎలైన్మెంట్ మార్చారంటూ.. అభియోగాలు మోపిన సీఐడీ అధికారులు సంబంధం లేని ప్రశ్నలు అడిగారని విచారణ తర్వాత లోకేశ్ చెప్పారు. విచారణలో అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పానన్న లోకేశ్... బుధవారం కూడా విచారణకు హాజరవుతానని తెలిపారు. చంద్రబాబు అరెస్టు గురించి తెలిదయంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోవైపు... లోకేశ్?కు మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం వివాదాస్పదమైంది. విచారణలో మధ్యాహ్నం గంటపాటు భోజన విరామం ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఐతే భోజనం తీసుకెళ్లే వాహనాన్ని చాలాసేపు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై పోలీసులు ఆపేశారు. తెలుగుదేశం నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగిన తర్వాత అనుమతించారు. ఇదే సమయంలో లోకేశ్?కు మద్దతుగా సిట్ కార్యాలయం వద్దకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. తాడేపల్లి-పాతూరు రోడ్డులో పోలీసులు ఆంక్షలు




పెట్టారు. సర్వీస్ రోడ్డు వద్దే బారికేడ్లు పెట్టడంతో అటుగా వెళ్లే ప్రజలు ఇబ్బంది పడ్డారు.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ... రాష్ట్రపతికి లక్ష పోస్టు కార్డులు



చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ రాష్ట్రపతికి లక్ష పోస్టు కార్డులు పంపాలని శ్రీకాకుళం జిల్లా టీడీపీ నేత కలిశెట్టి అప్పలనాయుడు ఇటీవల పిలుపునిచ్చారు. ఆ మేరకు వివిధ వర్గాల ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా సంతకాలు చేసిన లక్ష పోస్టు కార్డులను అప్పలనాయుడు ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యాలయంలో అందజేశారు. సేవ్ ఏపీ, సేవ్ డెమొక్రసీ అంటూ ఆ పోస్టు కార్డులపై రాశారు. చంద్రబాబు అరెస్ట్, తదనంతర పరిణామాల నేపథ్యంలో టీడీపీ పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టింది. ఈ పోస్టు కార్డుల నిరసనకు టీడీపీ శ్రేణుల నుంచి భారీగా స్పందన వచ్చింది. పెద్ద ఎత్తున కార్యకర్తలు, నేతలు పోస్టు కార్డులతో చంద్రబాబుకు సంఘీభావం పలికారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణను మరోసారి వాయిదా వేసిన సుప్రీంకోర్టు



స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. వచ్చే శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు తదుపరి విచారణను వాయిదా వేసింది. చంద్రబాబు తరపున హరీశ్ సాల్వే, ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదలను వినిపించారు. విచారణ సందర్భంగా ఇరువైపుల న్యాయవాదులు తమ వాదనలను గట్టిగా వినిపించారు. వాదనలను త్వరగా ముగించాలని ఇరువైపు న్యాయవాదులను ధర్మాసనం కోరింది. అయితే ఇరువైపు న్యాయవాదులు తమ వాదనలకు మరో గంట సమయం కావాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ క్రమంలో ఇతర కేసులను కూడా విచారించాల్సి ఉందని న్యాయవాదులకు సుప్రీం తెలిపింది. భోజన విరామం తర్వాత ముకుల్ రోహత్గి వాదనలను విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వాయిదా వేసింది. పిటిషన్ పై వాదనలు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం తీర్పు వెలువడే అవకాశం ఉంది

## దసరా ఉత్సవాలకు రావాలని సీఎం జగన్‌కు ఆహ్వానం.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 10:

శ్రీశైల మహా క్షేత్రంలో అక్టోబర్ 15 నుండి 24వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఉత్సవాలకు రావాలని ఏపీ సీఎం జగన్ ఏపీ దేవాదాయ శాఖ మంత్రి పొట్టు సత్యనారాయణ మరియు శ్రీశైలం నియోజవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌ను ఆయన కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.



శ్రీశైల మహా క్షేత్రంలో ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఉత్సవాలకు రావాలని ఏపీ సీఎం జగన్‌ను ఏపీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆహ్వానించారు. ఈ మేరకు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌ను ఆయన కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.మంత్రి వెంట శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవాదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాల్ వలవన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈవో పెద్దిరాజు ఉన్నారు. ఆహ్వాన పత్రిక అందజేసిన సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు వేదపండితులు ఆశీర్వాదం అందజేశారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణకు ఆలయ ఈవో పెద్దిరాజు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారికి పండితులు వేద ఆశీర్వచనంతోపాటు శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

# బ్రతుకుకు అద్దం పట్టే కావ్యం శ్రీమద్రామాయణం.

**- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి , తితిదే.**

ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల అక్టోబర్ 10:
మానవుడు ఈ భూమిపై ప్రవర్తించవలసిన విధి విధానాలను తెలుపుతూ, జీవితానికి పరమార్థాన్ని నేర్పి, బ్రతుకుకు అద్దం పట్టే కావ్యం శ్రీమద్రామాయణ మని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. కొలిమిగుండ్ల మండలం, తిమ్మనాయుని పేట గ్రామంలోని శ్రీ నరసింహ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ ప్రదర్శనమే శ్రీమద్రామాయణం అని, మానవుడిని మహోన్నతుడిగా తీర్చిదిద్దే కావ్యమే శ్రీమద్రామాయణ మని ఉద్ఘాటించారు. తెలుగు పండితులు వై.వి.ఎస్. నారాయణ రెడ్డి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఉపన్యాస కార్యక్రమానికి ముందు పెద్ద సంఖ్యలో భక్తులతో నగర సంకీర్తన, శోభాయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం నిర్వాహకులు విశ్వనాథం సుధాకర శెట్టి, సర్పంచ్ దాసరి చంద్రకళ గోపాల్, ఎం.పి.టి.సి. ఎనకండ్ల కుమారి, ఇటిక్యాల గీతామందిరం వ్యవస్థాపకులు జయదేవానంద స్వామి , ఆలయ అర్చకులు చింతకుంట కిషోర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పత్తిపాడు వెంకటేశ్వర్లు, కంబగిరి స్వామి, ఎ.కోటేశ్వరరావు, ఎస్.వి.రమణయ్య, రామసుబ్బయ్య, కె.వి.సుబ్బయ్య, ఈర్ల బాలన్న, బి.రాజేశ్, గురునాగయ్య, సి.బాలయ్య, ఆర్.



నాగేశ్వరరావు, యం.వెంకటప్రసాద్, బి.అరుణకుమారి, ఎస్.మయిమూన్, కె.బాపూజీ,డి.గురుస్వామి, ఈర్ల పెద్ద నాగన్న, కె.వి.కొండయ్య, బి.మదార్ సాహబ్, డి.గురునాగయ్య,సి.బాలసుబ్మణ్యం, యం. బాల సుబ్బరాయుడు, బి.గిరి, కె.జాకీర్, గోపాల్, విజయకుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు.

ఆంధ్రప్రగతి మహానంది అక్టోబర్ 10:
మహానంది పుణ్యక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని మంగళవారం టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు త్వరగా విడుదల కావాలని, క్షేమంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మధు, ఆర్ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు బిసి ల మీద ప్రేమ ఉంటే వెంటనే కులగణన చేపట్టాలి.

**-రాష్ట్రంలో ఉన్న బీసీలు కూడా ఆలోచన చేయండి.**

**-కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం బలహీన వర్గాల సామాజిక న్యాయ ప్రస్థానంలోమరో ముందడుగు.**

**-నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 10:
దేశంలో బీసీల కుల జనగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ అంగీకారం తెలపడం చాలా సంతోషమని,ప్రధానంగా మా ఏఐసీసీ అధ్యక్షులు ,మల్లికార్జున ఖర్గే కు, రాహుల్ గాంధీ కి,రఘువీరారెడ్డికి, పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కి కృతజ్ఞతలు తెలియ చేశారు. నంద్యాల పట్టణములో నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహ యాదవ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిని అడగడం వెంటనే ఆయన సిడబ్ల్యుసి తీర్మానం చేయించడం చాలా సంతోషమని,కాంగ్రెస్ పార్టీకి 4 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 3 రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు ఉన్నారని బీజేపి 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే కేవలం ఒక బీసీ ముఖ్యమంత్రి మాత్రమే ఉన్నార ని, దేశంలో బీసీలు, మరియు ఎస్సీ ,ఎస్టీ,ల జనాభా తెలిస్తేనే వారి అభివృద్ధికి,విద్య,వైద్యం,ఆర్థిక, న్యాయానికి కృషి చేయడానికి మార్గాలు మరింత సుగమం అవుతుందని విద్య,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ సమానత్వం రావాలనే కుల గణన చేపట్టాలి,మొన్న



జరిగిన పార్లమెంట్ లో మహిళ బిల్లు లో కూడా బిసి,ఎస్సి,ఎస్టీ మైనారిటీలకు కూడా సబ్ కోట రిజర్వేషన్ లు. కల్పించాలని కేవలం మా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ,మరియు సమాజ్ వాదీ పార్టీ,డియంకె,ఆర్జేడీ,పార్టీలు మాత్రమే సబ్ కోటా రిజర్వేషన్లు కావాలని అడిగారు,కానీ మన రాష్ట్రములో అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వంకానీ, టీడీపీ ఎంపీ లు కానీ అడగలేదని ,దేశములో 60%బిసి జనాభా ఉన్నప్పటికి విద్య,ఉద్యోగ,రాజకీయాలలో కేవలం 15% లోపలనే ఉన్నారని,బిసి ల మీద ప్రేమ ఉంటే వెంటనే మన ఆంధ్రప్రదేశ్ లో బిసి కులగణన చేపట్టాలని వారి డిమాండ్ చేసారు.కావున బిసి,ఎస్సి,ఎస్టీ,మైనారిటీ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ వైపు రావాలని పిలుపునిచ్చారు,కనీసం ఇప్పటికైనా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసుకుంటేనే మరొకసారి



ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుంద ని బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం జరగాలంటే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అద్యక్షులు దాసరి చింతలయ్య,డిసిసి ప్రధానకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,మైనారిటీ సెల్ జిల్లా అద్యక్షలు పఠాన్ ,పీసీసీ ప్రధాన కార్యదర్శి చింతలమోహన్ రావు,రాష్ట్ర స్పోకెన్ పర్సన్ ఉకొట్టు వాసు,ఎస్సి సెల్ జిల్లా అద్యక్షలు నాగలింగం, పాణ్యం కో ఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ యెస్.లక్ష్మన్న,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.శేఖర్,బాలకృష్ణ,షేక్షా వలి,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ భీమా తక్షణ ఆర్థిక సహాయం పదివేలు అందజేత.

ఆంధ్రప్రగతి మహానంది అక్టోబర్ 10:
మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన కమలపురి. వెంకటేశ్వర్లు శనివారం రాత్రి అనారోగ్యం కారణంగా మరణించారు. మంగళవారం నామినీ భార్య కమలపురి. లింగమ్మకు వైయస్సార్ భీమా పథకం క్రింద అంత్యక్రియలకు తక్షణ సహాయంగా రూ.



10,000 నగదును సర్పంచ్ చాబోలు సాలమ్మ, ఉపసర్పంచ్ కె .ప్రతాపరెడ్డి, జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ శివనాగజ్యోతి అందజేశారు.ఈ కార్యక్రమంలో, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా బయటికి రావాలని టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 10:
నంద్యాల పట్టణం లోని శ్రీ కాళికంబ చంద్రశేఖర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నంద్యాల పట్టణ టీడీపీ నాయకులు,కార్యకర్తలు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, నారా చంద్రబాబు నాయుడు



విడుదలవ్వాలని నంద్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి అదేశాలమేరకు నంద్యాల లోని శ్రీ కాళికంబ చంద్రశేఖర స్వామి దేవాలయం లో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నంద్యాల పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాబుకు తోడుగా నేను సైతం కరపత్రాలను పంపిణీ చేసిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 10:
ఆళ్లగడ్డ మండలం మర్రిపల్లె గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాబుకి తోడుగా మేము సైతం అనే కరపత్రాలను పంచుతూ మన నారా చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలందరూ గమనించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటికి రావాలని దేవాలయాలలో, మసీదులలో చర్చల్లో, మహిళలు నాయకులు, టిడిపి అభిమానులు ప్రార్థన చేస్తున్నారు వైసిపి నాయకులు చేస్తున్న అరాచకాలకు చరమగీతం పాడాలని వైసిపి నాయకులకు బుద్ధి చెప్పాలని వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు తెలుపుతున్న మాజీ మంత్రి భూమ అఖిలప్రియ




# జగనన్న సురక్ష కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్థర్.

ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా అక్టోబర్ 10:
జూపాడుబంగ్లా మండలం మండ్లెం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి, విచారించి, ప్రజనుద్దేశించి మన జగనన్న పేదల సంక్షేమం కోసం, మరింత మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో మీ దగ్గరికే సేవలు అందిస్తున్నారని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసిన మన నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ తొగురు ఆర్థర్ . ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ శ్రీమతి సువర్ణమ్మ , వైసీపీ నాయకులు శ్రీ భాస్కర్ రెడ్డి సురేందర్ రెడ్డి తంగెడంత ఈదుల కరుణాకర్ రెడ్డి జంగాల పెద్దన్న, తర్తూరు హనుమంత రెడ్డి, తాటిపాడు కృష్ణారెడ్డి, పోతులపాడు శివానందరెడ్డి, పారుమంచాల దేవ సహాయం, నందికొట్కూరు ఉండవల్లి ధర్మారెడ్డి, తమ్మడపల్లి విక్టర్, విశ్రాంత పోలీసు అధికారి శ్రీ పెరుమాల్ల జాన్ మండల తహసిల్దార్ పుల్లయ్య యాదవ్ ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీమతి నూర్జహాన్ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నేడు నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 10:
నంది విజ్ఞాన కేంద్రం,నంద్యాల వారి ఆధ్వర్యంలో నేడు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బి రామరాజు తెలిపారు.ఈ సందర్బంగా రామరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను మరింతగా పెంపొందించేందుకు నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహస్తున్నామని, ఈ పోటీలు మూడు విభాగాలలో జరుగుతాయని అందులో మొదటి విభాగంలో ఒకటవ తరగతి నుండి మూడవ తరగతి వరకు వారికి నచ్చిన అంశం పైన,నాలగవ తరగతి నుండి ఏడవతరగతి వరకు పర్యావరణం-ప్రకృతి అనే అంశం పైన,ఎనిమిదవ తరగతి నుండి పదవతరగతి వరకు మతసామరస్యం అనే అంశాలపై చిత్రలేఖన పోటీలు మునిసిపల్ టౌన్ హాల్ నందు బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని,అంతరం నాలుగు గంటల నుండి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని,ఈ బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ రెడ్డి,జిల్లా విద్యాశాఖాధీకారి




పి.సుధాకర్ రెడ్డి ,మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు ప్రముఖులు హాజరై నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయాలనీ తెలిపారు

# ఆయుర్వేద వైద్య శాస్త్రవేత్త శ్రీ దివి గోపాలాచార్యుల సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.**



ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 10:
అక్టోబరు 10 వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేద వైద్య పరిశోధకులు, ఆయుర్వేదపండితులు, శ్రీ దివి గోపాలాచార్యులు జయంతి సందర్భంగా
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో గొప్ప వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేదపండితులుశ్రీ దివి గోపాలాచార్యులు గారి జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

దీవి గోపాలాచార్యులు అక్టోబర్ 10,1872 లో జన్మించారు. వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేద పండితులు. 1917లో ఆయన అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశవ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు.
ఆయుర్వేద వైద్యానికి ప్రఖ్యాతిపొందిన గోపాలాచార్యులు దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలోనూ, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు. ఆయా ప్రాంతములలోని ప్రకృతివనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894–95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది.బెంగళూరు లోని ధియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898–99 లో బెంగళూరు నగరాన్ని భయంకర ప్లేగు వ్యాధి చుట్టుముట్టింది. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయనాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారు.ఈయన వైద్య సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన "ఆయుర్వేద మార్తాండ", "భిషజ్ఞణి", "వైద్యరత్న" బిరుదులు అందుకున్నారు.ఆయుర్వేద వైద్య ప్రక్రియలో నూతన ఆవిష్కారాలు చేసి, ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు.ఈయన 1920, సెప్టెంబరు 29 న మృతి చెందారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.




# పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు సైన్ బోర్డు లను ఎల్ కె ఆర్ స్కూలు సౌజన్యం తో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 10:
నంద్యాల పట్టణంలోనిఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి నంద్యాల పట్టణంలో రోడ్డు ట్రాఫిక్ నిబంధనల గురించి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు 100 ప్లకార్డ్స్ తన సొంత ఖర్చులతోటి ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు సహాయంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి కి అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో వాటిని ఓపెన్ చేసి వీటిని నంద్యాల పట్టణంలోని ముఖ్యమైన కూడల్లలో, రద్దీ ప్రదేశాలలో, యాక్సిడెంట్లు జరిగే బ్లాక్ స్పాట్ ల వద్ద ఏర్పాటు చేయాలని నంద్యాల ట్రాఫిక్ సిఐఎస్.ఇస్మాయిల్ ని ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని పోలీస్ వారు చేసే కృషికి సహాయపడాలని రోడ్డు ప్రమాదాల కొరకు తమ వంతు సహాయంగా పోలీస్ వారి సూచనల మేరకు 100 ప్లకార్డ్స్ లను తయారు చేయించి పోలీస్ వారికి అందించిన ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజ్మెంట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు నంద్యాల ట్రాఫిక్ సిఐఎస్. ఇస్మాయిల్ ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. బాబీపాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ మోహన్ రెడ్డి.

**-ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూ కబ్జా లు మానుకో.**

**-మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి.**

ఆంధ్ర ప్రగతి మంత్రాలయం అక్టోబర్ 10: రాష్ట్రంలో వర్షలు లేక పంటలు పడ్డక ప్రజలు వలసకు పోతున్నారు అని రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ మోహన్ రెడ్డి అని మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మంత్రాలయం లో చంద్రబాబు కు మద్దతు గా మేము సైతం అంటు కోసిగి మండలం క్లస్టర్- 5,యూనిట్, బూతు ఇన్ చార్జ్ లు 31 వ రోజు రీలే నిరహా?ర దీక్ష కుర్చున్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ మా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తో ప్రంపంచం మొత్తం ఖండిస్తూంటే జగన్ కు దున్నపోతు మీద వర్షము కురిసినట్లు ఉంది అని వారు కోర్టు లో చంద్రబాబు ను ఎందుకు అరెస్టు చేశారో సమాధానము చెప్పకుండ తుగ్లక్ పాలన చేస్తూన్నారు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూ కబ్జా లు మానుకోవాలని ప్రజలకు తెలుగు దేశం పార్టీ,మేము అండగా ఉంటాము అని పాలకుర్తి తిక్కారెడ్డి సవాలు విసిరారు మీరు ఎన్ని కుట్రలు చేసిన తెలుగు దేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు బయపడే ప్రసక్తే లేదు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ దే అధికారము అని మంత్రాలయం నియోజకవర్గం లో నేను కచ్చితంగా గెలుస్తాను పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శి పన్నాగ నాగషేనా స్వామి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్,తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బూదురు మల్లికార్జున రెడ్డి,గోపాల్ రెడ్డి,పెద్దకడూబురు మండలం కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు




భరద్వాజ్ శేట్టి,అశోక రెడ్డి, క్లస్టర్- 5 ఇన్ చార్జ్ క్రిష్ణ రెడ్డి, చిన్న భూంపల్లి నరసింహులు,ఉసేని, ఐరన్ గల్ శివ, రామచంద్ర,పెద్దబూంపల్లి జనార్ధన్, ఆంజనేయులు, రామకృష్ణ, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రామయ్య, గుండేష్, ఉసేని, రంగారెడ్డి, గోపాల్, నర్సిరెడ్డి, రామంజీనేయులు, సజ్జలగుడ్డం నరసింహులు,మాజీ సర్పంచ్ మల్లికార్జున, బసవరాజు,జంపాపురం నర్సిరెడ్డి,పల్లెపాడు మాజీ సర్పంచ్ చంద్ర,నర్సయ్య,పెద్దలక్ష్మన్న,చింతకుంట అంపయ్య,మారేయ్య,గవిగట్టు ఈరయ్య, గుడాల ఈరయ్య, వగరూరు అబ్దుల్, గోపాల్,ఉలిగయ్య,యస్ సి సెల్ నాయకులు మారేప్ప, యోబు,రాజు,ఐ టిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ,హనుమంతు,బసవరాజు తదితరులు పాల్గొన్నారు

# ఖాదరబాదర గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.

**-డాక్టర్ .విజయకుమార్**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 10:
సిరివెళ్ల మండల పరిధిలోని ఖాదరబాద్ గ్రామంలో మంగళవారం నాడు డాక్టర్ విజయకుమార్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్యశిబిరాన్నినిర్వహించి
మందులను పంపిణీ చేశారు. మరియు నలుగురు జ్వరం గల రోగులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి వెంటనే పరీక్షించారు. 54 మంది ఓ.పి.రోగులను పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. డెంగ్యూ మరియుమలేరియాపరీక్షలనువైద్యశిబిరమునందేనిర్వహించారు. మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేశారు. మరియు ఆరోగ్య సిబ్బంది గ్రూప్ మీటింగ్స్ ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గున్యా జ్వరాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని దోమ తెరలను వాడాలని నీటి నిలువలనుపూడ్చివేయాలని తెలిపారు.ఈ.ఓ.ఆర్ .డి నాగేంద్ర మరియు వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోబ్లీచింగ్ పౌడర్ చల్లారు మరియు మురికి కాలువల్లో .నీటి నిలువలలో అబేట్ మందును స్ప్రేయింగ్ చేయించారు. వైద్య శిబిరంలో పీహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ అమినాబి యం.ఎల్.హెచ్.పి. డెబోరా నాలుగవ సచివాలయం ఏఎన్ఎం అజిని మరియు ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు.

# ఖాదర్ బాదర గ్రామానికి రోగమెచ్చింది నయం చెయ్యండి.

**- సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్**



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 10: ఆళ్ళగడ్డ తాలూకా శిరువెళ్ళ మండలం లోని ఖాదర బాదర గ్రామానికి రోగమెచ్చింది నయం చెయ్యాలని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష పేరుతో ఇంటింటికి వైద్యం అందించాలని చూస్తున్న అవి మండలాలకు పట్టణాలకు తప్ప గ్రామాలకు చేరడం లేదని వారు ఆరోపించారు బాదర గ్రామంలో పారిశుద్ద పనులు చేపట్టక పోవడంతో రోగాలు అక్కడ తిష్ట వేసుకొని కూర్చున్న అధికారులు నాయకులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివలన గ్రామంలో డెంగ్యూ మలేరియా టైపాయిడ్ లాంటి విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లయినా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామానికి వచ్చిన రొగాన్ని నయం చేయాలని శిరువెళ్ళకు కూతవేటు దూరంలో వున్న గ్రామం అక్కడి వైద్య అధికారుల దృష్టికి కనపడక పోవడం శోచనీయమన్నారు ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో అధికారులు స్పందించేలా విన్నూత రీతిలో నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

# శిరివెళ్ల నూతన సిఐ గా వంశీధర్ బాధ్యతల స్వీకరణ

**- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా...**

**- ప్రజలు నేరుగా సమస్యను నా దృష్టికి తీసుకురావాలి. వంశీధర్ సీఐ**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 10:- శిరివెళ్ల నూతన సీఐగా ఎస్. వంశీధర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ చంద్రబాబు నాయుడు నంద్యాల ఫ్యాక్షన్ జోన్ కు బదిలీ కావడంతో చిత్తూరులో పనిచేస్తున్న యస్. వంశీధర్ శిరివెళ్లకు బదిలీ పై వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు.ఆయనకు స్థానిక పోలీస్ సిబ్బంది పూలమాలలు, బోకెలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు నేరుగా సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని. పోలీసుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రభుత్వం అందించిన వంట పాత్రలు మరియు క్రీడా సామాగ్రిని పంపిణీ

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల లో స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వం అందించిన వంట పాత్రలు మరియు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజ ఎల్లేష్ ఈ సామాగ్రిని ఉపయోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు ఆటల పట్ల ఆసక్తిని కల్పించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజా ఎల్లేష్ కోరారు మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం అందించిన వంట పాత్రలను మరియు క్రీడా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు మండల విద్యాశాఖ అధికారి బి మస్తాన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు గంటా రమణారెడ్డి రామచంద్ర కోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహంత నాయక్ వైసీపీ నాయకులు గుమ్మ ఎల్లేష్ ఉపాధ్యాయులు వెంకటయ్య మందగిరి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు,



## జగనన్న ఆరోగ్య సురక్షలో

# సమయపాలనపాటించని అధికారులు..!

**-సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యాలకు తూట్లు.**

**-నాలుగు గంటలకే మెడికల్ క్యాంపుఖాళీ. -నిరాశతో వెనుదిరిగిన ప్రజలు.**






ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 10: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవాడి గడపకు వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఇంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతుంది. ఇందుకు సాక్ష్యం బండి ఆత్మకూరు మండలంలో మంగళవారం బండి ఆత్మకూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కమిటీ వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలి. కానీ అందుకు భిన్నంగా నిర్లక్ష్యంతో బండి ఆత్మకూరు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కమిటీ వైద్య సిబ్బంది నాలుగు గంటలకే కార్యక్రమాన్ని ముగించి ఇంటి దావ పట్టారు. పర్యవేక్షణ చేయవలసిన ఆరోగ్య సురక్ష టీం అధికారులు కూడా ఎవరూ లేకపోవడంతో మెడికల్ క్యాంపులో ఉన్న సిబ్బంది కూడా నాలుగు గంటలకే ముగించి ఇంటికి వెళ్ళిపోయారు. కూలీ పనుల కోసం వెళ్ళిన చాలా మంది ప్రజలు వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపు వద్దకు రాగా అక్కడ ఎవరూ లేకపోవడంతో నిరాశతో ఇంటికి వెళ్ళిపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపడితే బండి ఆత్మకూరు మండలంలోని అధికారుల నిర్లక్ష్యంతో మెడికల్ క్యాంపులను నామమాత్రంగా నిర్వహించడంతో మండలంలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓపి రాస్తున్న సిబ్బంది స్పెషలిస్ట్ వైద్యులు ఫార్మసిస్ట్ వంటి విభాగాలు నాలుగు గంటలకే ఇంటికి వెళ్లిపోవడంతో ప్రభుత్వ లక్ష్యం కాస్త అటకెక్కింది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ప్రభుత్వ కార్యక్రమాలపై నిర్లక్ష్యం చేస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు తప్పని తిప్పలు



జోగిపేట/అందోల్) ఏ ప్రభుత్వం వచ్చిన రైతులకు అది చేస్తాం ఇది చేస్తాం అని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను ముప్పు తిప్పలు పెడుతాయి. వివరాల్లోకి వెళ్తే అండోల్ నియోజకవర్గం లోని రైతులకు కష్టాలు ఇంత అంత కాదు. రైతు రుణమాఫీ కి సంబంధించిన డబ్బులు బ్యాంకుల్లో డిపాజిట్ చేశాం అని చెప్పి ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదు. పాపం రైతులేమో రోజు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయగా మాకేం తెలుసు కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి అడగండి అని నిర్లక్ష్యంగా చెబుతుండగా అన్ని గ్రామాల రైతులు కలెక్టర్ కార్యాలయంకు వచ్చి పడిగాపులు కాస్తున్నారు ఫామ్ నింపియ్యండి ప్రభుత్వానికి పంపుతామని కొత్త కొర్రీలు పెట్టేసరికి దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. ఇదే విషయంపై వ్యవసాయ అధికారి అరుణ ను సంప్రదించగా ఎన్నికల నోటిఫికేషన్ తో సంబంధం లేదని పామ్స్ నింపి ఇచ్చిన రైతులవి తప్పకుండా రుణమాఫీ డబ్బులు అకౌంట్స్ లోకి వస్తాయని చెప్పారు కానీ ఎప్పటిలోపు వస్తాయో తెలియదని అధికారి అరుణ చెప్పడంతో నిరాశతో రైతులు వెళ్లిపోయారు.

## డివిజన్ సాధించేంతవరకు పోరాటం

### -ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం




(చేర్యాల
చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ఫోటో వీడియో గ్రాఫర్ల పూర్తి మద్దతు ఉంటుందని ఫోటో, వీడియో గ్రాఫర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డొంతుల శ్రీకాంత్ అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో నాలుగు మండలాల ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు కూర్చున్నారు. వారికి వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు చిప్ప శ్రీనివాస్, ధూల్మిట్ట అధ్యక్షులు గొంటిపల్లి కిషన్, కూరపాటి మదు, తాడెం యాదగిరి, నర్సింగరావు, హరి, సురేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట పిహెచ్ సి ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ రవీందర్ నాయక్,

నారాయణ ఖేడ్)
మండల కేంద్రమైన నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీహెచ్ సీని అడిషనల్ కలెక్టర్ రవీందర్ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది హాజరు తీరును పరిశీలించి రికార్డులను దస్త్ర వేజూలను పరిశీలించారు. ఎన్ఎల్ ఈపి, ఎన్ సి డి ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రోగ్రాంలో పై రివ్యూ మీటింగ్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఎంసి రిజిస్ట్రేషన్ పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలను ఏం సి రిజిస్ట్రేషన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాహుల్ చౌహాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సంతోష్ , డాక్టర్ బి రాజేశ్వర్, ఎంపిహెచ్ ఎ మేల్ జట్ల భాస్కర్ , పరశు రాం, డిపిఎంఓ కే మారుతి, ప్రతాప్ గౌడ్,



హెల్త్ సూపర్వైజర్ ర్లు కిరణ్ సుజాత, ఏఎన్ఎంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ భాధ్యతలు చేపట్టిన చేవెళ్ల విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



రాయికోడ్)
మునిపల్లి రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన చేవెళ్ల విజయలక్ష్మి-విట్టల్ కు మరియు డైరెక్టర్ లకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన అందోల్ ఎంఎల్ఏ చంటి క్రాంతికిరణ్ కిరణ్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి పదవి వచ్చేందుకు కృషిచేసిన ఎంఎల్ఏ క్రాంతి కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై భాద్యత మరింతగా పెరిగిందని నవంబర్ 30 న జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్వరాజు పాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్, వరం వైస్ చైర్మన్ తుకారాం,మండల యువ నాయకులు ప్రశాంత్ పాటిల్,మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్,డైరెక్టర్ యాదప్ప,మండలసీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

మునిపల్లి) మండలంలోని
పెద్ద చెల్మెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రభు పటేల్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు కేసీఆర్ యొక్క పరిపాలన చూసి బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి వారు నాగేష్, నర్సింలు, రాఘవేందర్, సిద్దు, జనార్ధన్ యాదయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు ప్రజలు బి అర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పల్లాను కలిసిన మాజీ సర్పంచి శ్రీనివాస్



(చేర్యాల / చేర్యాల
పట్టా బద్రుల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ ని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించిన నేపథ్యంలో చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ వల్లూరు శ్రీనివాస్ హైదరాబాదులోని పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి ఆదేశం మేరకు పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుని సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తామని వల్లూరి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఆయనతోపాటు జిల్లా నాయకులు టీ. ఉప్పలయ్య, మాజీ కౌన్సిలర్ గుజ్జుల తుకారం, ఇరుగు సిద్దులు తదితరులు ఉన్నారు.


## పలు గ్రామాల్లో పర్యటించిన మొగుడం పల్లి అషప్ప

(న్యాల్కల్ జహీరాబాద్ నియోజకవర్గంలో పలు గ్రామాల లో పర్యటించిన తెలంగాణ జన సమితి నియోజకవర్గం ఇంఛార్జి మొగుడం పల్లి అషప్ప మంగళవారం మామిడిగి గ్రామం లో వివిధ సమస్యల పైన చర్చించుకోవడం జరిగింది భవిష్యత్ కార్యాచరణ పై ముగింపు సమావేశంలో ప్రస్తుతం జహీరాబాద్ నియోజకవర్గంలో అనేక సమస్యల పైన పోరాటం చేసినటువంటి విధానాలపైన అదే విధంగా భవిష్యత్తు రాబోయే ఎలక్షన్లలో అనుసరించవలసినవిహాల పైన మొగుడంపల్లి ఆశప్ప దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు. రాజిరెడ్డి, విశ్వనాథ్ బిచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి , మైనోద్దీన్ గోపాల్ రెడ్డి రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుతుంది

రాయికోడ్) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగితం సంతలో మరియు వివిధ గ్రామాల్లో, కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుతుందని, 6గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య అన్నారు. నవంబర్ 30నా జరిగే ఎన్నికలలో దామోదర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ సీడీసీ చైర్మన్ శశికాంత్ పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సాజీద్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూసా, సీనియర్ నాయకులు రఫీక్ మియా,బాలయ్య,అనిల్, మోహన్, జగదీశ్, సుల్తాన్, సాయిబాబా గౌడ్, జప్పు మియా గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## బ్యానర్లు, ఫ్లెక్సిలు తక్షణమే తొలగించాలని రిటర్నింగ్ ఆఫీసర్ కు వినతి పత్రం



నారాయణఖేడ్) నియోజవర్గ అసెంబ్లీ ఎన్నికల ఎలక్షన్ మోడల్ కోడ్ ఆఫ్ కంప్లెక్స్ ఉన్నందున మండల కేంద్రాలు మరియు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ మరియు ఇతర పార్టీల సంబందించిన జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సిలు ఇంకా వీటన్నిటినీ తక్షణమే తొలగించాలని రిటర్నింగ్ ఆఫీసర్ కి వినతి పత్రం అందించిన యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి మరియు వారితో పాటుగా ఖేడ్ మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్,పార్టీ సీనియర్ నాయకులు వంశిధర్ రెడ్డి,మున్సిపల్ నాయకులు కొమ్ము శేఖర్,నాయకులు రాములు తదితరులు ఉన్నారు.